క్లుప్తంగా

రక్తదానం చేసే ప్రతి ఒక్కరూ ప్రాణదాతలే



రక్తదానం చేసిన వారిని అభినందిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: రక్తదానం చేసే ప్రతి ఒక్కరూ ప్రాణదాతలేనని ఐటీసీ సీనియర్ డిపో మేనేజర్ హరీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నక్కనదొడ్డి ఐటీసీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఐటీసీ అధికారులు, ఐటీసీ ద్యోగులు, డ్రైవర్లు, క్లీనర్లు తదితరులు 50 యూనిట్ల రక్తాన్ని దానంగా ఇచ్చారు. ఈసందర్భంగా ఐటీసీ సీనియర్ డిపో మేనేజర్ హరీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమందిని కాపాడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు.

గ్రామ బహిష్కరణ చేసిన వారిని శిక్షించాలి



ఆందోళన చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

గుత్తి: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంలోని మల్లాం గ్రామంలో దళితులపై దాడి చేయడంతో పాటు గ్రామ బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ వద్ద బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండల కన్వీనర్లు మధు సూదన్‌రెడ్డి, గంగరాజు, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సీవీ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, రాష్ట్ర నేతలు గురు ప్రసాద్‌యాదవ్, మాజీ పట్టణ కన్వీనర్ పీరా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మల్లి, వరదరాజులు మాట్లాడుతూ దళితులను గ్రామ బహిష్కరణ చేయడం హేయమన్నారు. డిప్యూటీ సీఎం సొంత నియోజకవర్గంలోనే ఇలా ఉంటే ఇక రాష్ట్రంలో దళితులు పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుందన్నారు. సీనియర్ నాయకులు రవూఫ్, వాల్మీకి శివ, ఫరూక్, జీపు రమణ పాల్గొన్నారు.

28న మునిసిపల్ వైస్ చైర్మన్ల ఎన్నిక

తాడిపత్రి రూరల్: ఈనెల 28న మునిసిపల్ వైస్ చైర్మన్ల ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల పరిశీలకులుగా జాయింట్ కలెక్టర్, ఎన్నిక రిటర్నింగ్ అధికారులు వ్యవహరించనున్నారు. ఎన్నికల ఏర్పాట్లలో కమిషనర్ శివరామక్రిష్ణ, సిబ్బంది నిమగ్నమయ్యారు. రెండు నెలల క్రితం మునిసిపల్ వైస్ చైర్మన్లు సరస్వతి, అబ్దుల్ రహీం రాజీనామా చేశారు. ఇతరులకు అవకాశం కల్పించాలన్న ఆలోచనతో తమ పదవులకు రాజీనామా చేశామని వారు పేర్కొన్నారు.

విలేకరిపై దాడి చేసిన వారిని శిక్షించాలి



ఎస్‌ఐకు వినతిపత్రం అందిస్తున్న విలేకరులు

పుట్లూరు: యాడికి మండలం రాయలచెరువులో ఈ నెల 21వ తేదీ రాత్రి ఓ దినపత్రిక (సాక్షి కాదు) విలేకరి ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం విదితమే. కాగా దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పలు పత్రికల విలేకర్లు బుధవారం ఎస్‌ఐ వెంకట నరసింహకు వినతిపత్రం అందించారు. రాత్రి సమయంలో ఇంటిపై నిద్రిస్తున్న వారిపై గాజు సీసాలతో దాడులు చేయడం దారుణమన్నారు. వెంటనే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించండి



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, ఎంపీడీఓ వీర్రాజు

యాడికి: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ బొంబాయి ఉమాదేవి సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు తమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని పరిష్కరించాలని సర్పంచులు, ఎంపీటీసీలు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీర్రాజు, పంచాయతీ కార్యాలయ ఏఓ నాగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నప్ప, ఎంపీటీసీలు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, విజయగౌరి, నాగవేణి పాల్గొన్నారు.

టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా



టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో యాడికి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగన్న



సోహిద్(594) వీపీ మను(594) దాక్షిణ్య(591) చంద్రిక(588) దేవిద్య(581) రమ్యశ్రీ(583)



అబ్దుల్ హఫీజ్(579) చంద్రిక(577) యువలక్ష్మి(574) రంగజయదేవ్(573) రంజిత్‌గౌడ్(571) చరణ్ (569)



పల్లవి(565) లక్ష్మీప్రసన్న(560) ఉడుత శృతి(534)

యాడికి: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండల వ్యాప్తంగా 707 మంది విద్యార్థులకు 547 మంది ఉత్తీర్ణత(77.37 శాతం) సాధించినట్లు ఎంఈఓ కాశెప్ప తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 380 మంది విద్యార్థులకు గాను 238 మంది విద్యార్థులు(62.63 శాతం) ఉత్తీర్ణులయ్యారన్నారు. యాడికి ఉన్నత పాఠశాల విద్యార్థిని దేవిద్య 581 మార్కులు సాధించడంతో ఆమెను పాఠశాల హెచ్‌ఎం నాగన్న అభినందించారు. ఇక వాగ్దేవి ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థి 594 మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ శివప్రసాద్ రెడ్డి తెలిపారు.

తాడిపత్రి: ఏపీ మోడల్ స్కూల్‌లో 93 మందికిగాను 88 మంది పాసైనట్లు ఎంఈఓ నాగరాజు తెలిపారు. కేజీబీవీ మైనార్టీ పాఠశాల విద్యార్థులు 151 మందికి గాను 91 మంది, సజ్జలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 61 మందికి గాను 32 మంది, కేజీబీవీ జనరల్‌లో 39 మందికి గాను 24 మంది, జెడ్పీహెచ్‌ఎస్ యర్రగుంటపల్లిలో 25 మందికి గాను 17 మంది, జెడ్పీహెచ్‌ఎస్ తేరన్నపల్లిలో 22 మందికి గాను ఏడుగురు, జెడ్పీహెచ్‌ఎస్ బ్రాహ్మణపల్లిలో 9 మందికి గాను ఏడుగురు, జెడ్పీహెచ్‌ఎస్ బోడాయిపల్లి 11 మందికి గాను ఏడుగురు, జెడ్పీహెచ్‌ఎస్ చుక్కలూరులో 51 మందికి గాను 33 మంది, జడ్పీహెచ్‌ఎస్ పెద్దపొలమడలో 61 మందికి గాను 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. పెద్దపొలమడ జెడ్పీహెచ్ పాఠశాల విద్యార్థి తుమ్మల రంజిత్ గౌడ్ 571, ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థిని జింక శ్రీరంగ దాక్షిణ్య 591, పాలిమేర రమ్యశ్రీ 583 మార్కులు, మైనార్టీ కేజీబీవీ విద్యార్థిని ఎం.రాజేశ్వరి 556 మార్కులు సాధించడంతో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు విద్యార్థులను అభినందించారు.

తాడిపత్రిటౌన్: టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ప్రకాషం మున్సిపల్ హైస్కూల్‌లో 152 మందికి 91 మంది ఉత్తీర్ణులవ్వగా వారిలో దాదాపు 21 మంది 500కు పైగా మార్కులు సాధించారు. ఎస్ అబ్దుల్ హఫీజ్ 579, రంగజయదేవ్ 573, చరణ్ 569 మార్కులు సాధించారని హెచ్‌ఎం ఎం శ్రీనివాసులు తెలిపారు. ఇక మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లో 75 మందికి గాను 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా వారిలో మహబూబ్‌జాన్ 560, ముస్కిన్ 560, అశోక్ 548, ముఖేష్ 547 మార్కులు సాధించారని హెచ్‌ఎం నటరాజ్ చెప్పారు. గర్ల్స్ హైస్కూల్‌లో 46 మందికి 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జేసీఎస్‌ఆర్‌ఎం గర్ల్స్‌హైస్కూల్‌లో 102 మందికి 74 మంది ఉత్తీర్ణత సాధించగా రస్మీనా 570, ఖాజాభాని 563, కావ్యలీలకు 546 మార్కులొచ్చాయి. త్రిపుల్ ఎస్ పాఠశాలలో 92 మందికిగాను 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవ్వగా గురువిష్ణు 573, జశ్వంత్ ఆచారి 572, వేదవతి 562 మార్కులు సాధించారు.

గుత్తి రూరల్: పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. రజాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని కావ్యశ్రీ 586 మార్కులు, రజాపురం కేజీబీవీ విద్యార్థిని జి.రుషిత 559, సేవాగఢ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్.సంతోష్ 583, ఎం.రవిచంద్ర 540, ఆర్.చోళరాజునాయక్ 539 మార్కులు సాధించారు.

పామిడి: టెన్త్‌లో కేజీబీవీ విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణులవ్వగా అందులో బీ శరణ్య 557, ఆర్ చౌడేశ్వరి545, పీ ఈరేశ్వరి 524 మార్కులు సాధించారు. ఏపీ మోడల్‌స్కూల్‌కు గాను 81 శాతం ఉత్తీర్ణులవ్వగా డీ సూర్య ప్రతాప్‌రెడ్డి 583, ఎం మధుసూదన్ 582, కే రఫియా 573 మార్కులు పొందారు. ఖాదర్‌పేట జెడ్పీహైస్కూల్‌లో 60.4 శాతం, ఎద్దులపల్లి జెడ్పీ హైస్కూల్‌లో 55.2 శాతం, పామిడి టీసీ హైస్కూల్‌లో 50 శాతం, పామిడి జెడ్పీ హైస్కూల్‌లో 43.3 శాతం మంది పాసయ్యారు. సరస్వతీ విద్యామందిరంలో 95.2 శాతం, శ్రీ చైతన్య హైస్కూల్‌లో 93.6 శాతం, ట్రినిటీ హైస్కూల్‌లో 93.3 శాతం, కృష్ణవేణి హైస్కూల్‌లో 92.3 శాతం, విజ్ఞాన్ హైస్కూల్‌లో 86.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో 92.8 శాతం పాస్ కాగా వీపీ మను 594, బీ గిరీష్590, డీ ధనుష్ 582 మార్కులు పొందారు. ప్రతిభచాటిన విద్యార్థులను ఎంఈఓ జయానాయక్‌తో పాటు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

పెద్దపప్పూరు: టెన్త్‌లో మండలవ్యాప్తంగా 326 మందికిగాను 245 మంది ఉత్తీర్ణులైనట్లు అధికారులు తెలిపారు. సాయిరాం పాఠశాల విద్యార్థిని చంద్రిక 588, మౌర్య పాఠశాల విద్యార్థి ఉషా 588 మార్కులు సాధించారు.

పెద్దవడుగూరు: టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభచాటారు. దిమ్మగుడి జెడ్పీహైస్కూల్ విద్యార్థిని చంద్రిక 577, లక్ష్మంపల్లి జెడ్పీహైస్కూల్ విద్యార్థిని యువలక్ష్మి 574, పల్లవి 565, లక్ష్మీప్రసన్న 560, కేజీబీవీ విద్యార్థిని శృతి 534 మార్కులు సాధించారు.



మైథిలి(592) బీ గిరీష్(590) కే.జ్యోతి(584) ఎస్.సంతోష్(583 సూర్యప్రతాప్‌రెడ్డి(583) మధుసూదన్(582)



ధనుష్(582) ఆర్.గీతిక 576 బాబా ఫరీద్(576)

గుంతకల్లు రూరల్: టెన్త్‌లో మండలావ్యాప్తంగా 375 మంది విద్యార్థులకు గాను 220 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ మస్తాన్‌రావు తెలిపారు. కసాపురం జెడ్పీహైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కే.జ్యోతి 584 మార్కులు సాధించింది.

గుంతకల్లు: పట్టణంలోని రైల్వే ఇంగ్లిష్ మీడియం విద్యార్థి బాబాఫరీద్ 576 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మధుసూదన్‌రావు తెలిపారు. పాఠశాలలో 100 విద్యార్థులకుగాను 70 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

గుంతకల్లుటౌన్: ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో163 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 70 మంది పాసయ్యారు. వీరిలో ఆర్.గీతిక అనే విద్యార్థిని 576, మహమ్మద్ 572 మార్కులు సాధించారు. డాక్టర్ ఆర్‌పీ.మున్సిపల్ హైస్కూల్‌లో 215 మందికి గానూ 90 మంది పాసయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో 74 మందికి 25 మంది పాసైయ్యారని, వీరిలో పివి.ఆదిత్య 572 మార్కులు సాధించినట్లు ఎంఈఓ మస్తాన్‌రావు తెలిపారు. డాక్టర్ సరోజినినాయుడు మున్సిపల్ బాలికల హైస్కూల్‌లో 151 మందికి గానూ 83 మంది పాస్ కాగా, షేక్ అన్జుమ్ 514 మార్కులు సాధించింది. డీబీఎస్ మున్సిపల్ హైస్కూల్‌లో 13 మందికి గానూ 11 మంది పాస్ కాగా, డి.ముంతాజ్‌బేగం 531 మార్కులు సాధించింది. రైల్వేస్కూల్‌లో 100 మందికి గాను 70 మంది పాసయ్యారు. వీరిలో బాబా ఫరీద్ 576 మార్కులు సాధించాడు. సెయింట్‌జోసఫ్స్ ఎయిడెడ్ హైస్కూల్‌లో 20 మందికి గాను 14 మంది పాస్ కాగా, 518 మార్కులతో తబస్సుమ్ సుల్తానాకు 518 మార్కులు వచ్చాయి. అరబిక్ ఎయిడెడ్ స్కూల్‌లో 9 మందికి గాను 7 మంది, మిల్లు ఎయిడెడ్ స్కూల్‌లో 19 మందికి గాను ఆరుగురు పాసయ్యారు.

గుత్తి: గుత్తి అర్బన్, రూరల్‌లో మొత్తం 1357 మందికి 988 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ రవి నాయక్ చెప్పారు. రజాపురం, రామానుజన్ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. మోడల్ స్కూల్లో నరసింహ అనే విద్యార్థి అత్యధికంగా 593 మార్కులు సాధించడంతో ప్రిన్సిపాల్ ఉషా, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. నరసింహకు తండ్రి మృతి చెందడంతో తల్లి కళావతి కూలీ పనులు చేస్తూ కొడుకును చదివించింది. మహర్షి దయానంద గురుకుల పాఠశాల విద్యార్థిని మైథిలి 592 సాధించింది. ఇదిలా ఉండగా ఎంఎస్ ఎయిడెడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటడంతో కరస్పాండెంట్ రస్సెల్ కిరణ్, హెచ్‌ఎం కిరణ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అభిరామ్ అనే విద్యార్థి 544 మార్కులు సాధించాడు.



అఖిలరెడ్డి(577) హరి ప్రియ(583) కావ్య(578) బాలచేతన్(575) అక్షయ(568) రుచిత (565) హసిని (557)



గీతిక(594) పవన్ సాయి(595) మంజునాథరెడ్డి (559) హర్థిక్‌కుమార్ (559) వాసవి(558) ప్రణయిసాయి(554)

శింగనమల: పదో తరగతి మండలవ్యాప్తంగా 561 మందికిగాను 382 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ నరసింహరాజు తెలిపారు. ఎంజేపీ విద్యార్థిని వాసవి 558, ప్రణయిసాయి 554, సలకంచెరువు జెడ్పీహైస్కూల్ విద్యార్థిని సంధ్య 554 మార్కులు సాధించారు. శింగనమల జెడ్పీహైస్కూల్‌లో 525 మార్కులతో హరికృష్ణ, షెక్షావలి 518, సోదనపల్లి జెడ్పీ హైస్కూల్ లో శృతి 521, తరిమెల జెడ్పీహైస్కూల్‌లో ఆఫ్రిన్ 516, వెస్ట్ నరసాపురం జెడ్పీ హైస్కూల్‌లో లీలావతి 524, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో దేవిశ్రీ 591, రాజారెడ్డి 591, చరణ్ 590, దీప్తి 590, యశ్వంత్ 590 మార్కులు పొందారు.

బుక్కరాయసముద్రం: టెన్త్‌లో మండలవ్యాప్తంగా 482 మంది పరీక్షలు రాయగా వీటిలో 314 మంది విద్యార్థులు(65శాతం) పాసయ్యారు. కేజీబీవీ విద్యార్థిని హసిని 557, కొర్రపాడు అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని 552 మార్కులు సాధించారు. లక్ష్మీ ఇనెర్జీ స్కూల్ విద్యార్థిని గీతిక 594 మార్కులు సాధించింది. వడియంపేటలో ఉన్న కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు 146 మందికిగాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. పవన్ సాయి 595, అభినయ్ సంతోష్ 593, మార్కులు సాధించగా 590 ఇద్దరు, 9 మంది 580 మార్కులు 36 మంది 550 మార్కులు 82 మంది 500కు పైగా మార్కులు సాధించారు.

యల్లనూరు: చిలమకూరు మోడల్ స్కూల్లో 50.90 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మహేష్ తెలిపారు. యస్. హరిప్రియ 583, వీణ మాధురి 540, అలేఖ్య 533 మార్కులు సాధించారన్నారు. తిమ్మంపల్లి ఉన్నత పాఠశాలలో 49 శాతం మంది ఉత్తీర్ణులవ్వగా ఇందులో వినయ్‌కుమార్ 565, హరిణి 538 మార్కులు తెచ్చుకున్నారు. ఇక కేజీబీవీలో 67 శాతం మంది పాసవ్వగా శివపార్వతి 535 మార్కులు సాధించినట్లు ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మీ తెలిపారు. యల్లనూరు జెడ్పీ హైస్కూల్లో 33 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం రత్నమ్మ చెప్పారురు. వెన్నపూసపల్లి జెడ్పీ హైస్కూల్లో 70.5 శాతం ఉత్తీర్ణత సాధించగా అస్మితీజ్ 540, శ్రీలేఖ537, సురక్ష 534, మార్కులు సాధించారు. కూచివారిపల్లి హైస్కూల్లో 43 శాతం మంది పాసయ్యారు. మండవ్యాప్తగా 50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి తెలిపారు. పెద్దమల్లేపల్లి శారదా ఈడీ సొసైటీ ఉన్నత పాఠశాలలో 46 మందికి 41మంది విద్యార్థులు(89.13 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ రామలక్ష్మిరెడ్డి తెలిపారు. వారిలో భవిత 591, నితిన్‌కుమార్‌రెడ్డి 584, తేజశ్వని 577 మార్కులతో ప్రతిభ చూపారన్నారు.

గార్లదిన్నె: టెన్త్‌లో 482 మందికిగాను 259 మంది విద్యార్థులు(54 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ చంద్రనాయక్ తెలిపారు. కేజీబీవీ విద్యార్థిని కావ్య 578, మోడల్ స్కూల్ విద్యార్థి అఖిలరెడ్డి 577, బాల చేతన్ 575 మార్కులు సాధించారన్నారు.

పుట్లూరు: పదో తరగతి ఫలితాల్లో 260 మందికి గాను 172 మంది(66 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 91 శాతం, కేజీబీవీలో 89 శాతం, ఎల్లుట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 83 శాతం, కడవకల్లులో 50 శాతం, శనగలగూడూరులో 46 శాతం, పుట్లూరులో 48 శాతం, ఎస్.కొండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 25శాతం ఉత్తీర్ణ సాధించారు. ఇందులో అక్షయ 568(ఆదర్శ పాఠశాల). రుచిత 565 (ఆదర్శ పాఠశాల) వర్షిత 562(జెడ్పీఉన్నత పాఠశాల పుట్లూరు), గౌరిప్రియ 561 (జెడ్పీ ఉన్నత పాఠశాల, కడవకల్లు), హర్థిక్‌కుమార్ 559(ఆదర్శ పాఠశాల), మంజునాథరెడ్డి 559 (ఆదర్శ పాఠశాల)మార్కులు సాధించారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



గుత్తిలో ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మృతులకు నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

గుత్తి: జమ్మూ కశ్మీర్‌లో 27 మంది హిందూ పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని గుత్తిలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. పట్టణ, మండల కన్వీనర్లు మధు, గంగరాజు, మాజీ కన్వీనర్ పీరా, పంచాయతీ రాజ్ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సీ వీ రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు గురు ప్రసాద్ యాదవ్, ఫరూక్, మల్లి, జిల్లా నాయకులు వాల్మీకి శివ, వెల్డింగ్ రవూఫ్, గద్దల నాగేంద్ర, సునీల్, రమేష్ రెడ్డి, మున్నా, కుమార్, కేవీ రమణ, జీపు రమణ, రామాంజి తదితరులు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు మతద్వేషంతో హిందూ పర్యాటకులను కాల్చి చంపడం దారుణమైన విషయమన్నారు. ఉగ్రవాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

గుంతకల్లు: భారతదేశ సమైకత్యను దెబ్బతీయడానికే ఉగ్రవాదులు పిరికిపంద చర్యకు ఒడిగట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీ.జగదీష్ పేర్కొన్నారు. ఉగ్రదాడిని ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ మతసామరస్యాన్ని జీర్ణంచుకోలేని ఉగ్రవాదులు పహల్గాం యాత్రికులపైన విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా యావత్ ప్రపంచం ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. సీపీఐ నాయకులు మహేష్, గోపీనాథ్, ఎస్‌ఎండీ గౌస్, రాము రాయల్, రామాంజినేయులు, దేవేంద్ర, ఉమర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్‌నాయక్, ఫర్హాన్, ఏఐవైఎఫ్ నేత నందు, హమాలీ సంఘం నేతలు పాల్గొన్నారు.

ముష్కరులను కఠినంగా శిక్షించాలి

గుంతకల్లుటౌన్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో మారణహోమాన్ని సృష్టించిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి భారత ప్రభుత్వాన్ని కోరారు. మారణహోమంలో మృతి చెందిన అమాయకపు ప్రజల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తాడిపత్రిరూరల్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలు శాంతించాలంటూ తాడిపత్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక బార్ అసోషియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు పర్యాటకుల మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. న్యాయవాదులు ఉగ్రదాడిని ఖండించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఆర్‌సీ రజనీకాంత్‌రెడ్డి, చక్రపాణి, శంకర్‌రెడ్డి, శివయ్య, సూర్యప్రకాష్, దేవనాథ్‌రెడ్డి, కుమారస్వామి, రమణారెడ్డి, పరీద, మధువీణ తదితరులు ఉన్నారు.

కమిషనర్ గారూ..పచ్చ చొక్కా ధరించండి

- టీడీపీ నేతలా మాట్లాడటం సరికాదు
- కౌన్సిల్ మీట్‌లో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ల ధ్వజం



కమిషనర్ వైఖరిపై మండిపడుతున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు

గుంతకల్లుటౌన్: 'పట్టణంలోని 37 వార్డులను సమాన దృష్టితో అభివృద్ధి చేయాల్సిన మీరు మాపట్ల వివక్ష చూపుతున్నారు. సమస్యలేవైనా చెబితే వాటికి పరిష్కార మార్గం చూపకుండా టీడీపీ ప్రతినిధిలా వెటకారంగా సమాధానమిస్తున్నారు. కమిషనర్ గారూ వివక్ష చూపొద్దు' అంటూ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు లింగన్న, చాంద్‌బాషా, సుమోబాషా ధ్వజమెత్తారు. బుధవారం చైర్‌పర్సన్ భవానీ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం రసాభాసాగా మారింది. కౌన్సిలర్ లింగన్న మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో రూ.కోట్లు వెచ్చించి దోనిముక్కల రోడ్డు వేయించామని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్డుకిరువైపులా డ్రైనేజీలను వేయించాలని కోరారు. దీనికి కమిషనర్ నయీమ్ అహ్మద్ బదులిస్తూ మీ ప్రభుత్వ హయాంలో రోడ్డును వేయించినప్పుడు డ్రైనేజీలు ఎందుకు వేయించుకోలేకపోయారు. ఈ ప్రభుత్వం వచ్చి ఇంకా ఆరునెలలే అయ్యింది. డబ్బుల్లేని కారణంగా పనుల్లో జాప్యం జరుగుతోందని గట్టిగా, వెటకారంగా సమాధానమిచ్చారు. దీంతో కమిషనర్‌పై వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు మండిపడ్డారు. కోఆప్షన్ సభ్యులు రాజశేఖర్, ఫ్లయింగ్‌మాబు జోక్యం చేసుకుని కమిషనర్ తీరును ఆక్షేపిస్తూ అన్ని వార్డులను సమాన దృష్టితో అభివృద్ధి చేయాలని సూచించి వివాదాన్ని సద్దుమణిగించారు. కౌన్సిలర్ కుమారి మాట్లాడుతూ తన వార్డులో శానిటేషన్ అధ్వానంగా ఉందని, వర్షపునీరు ఇళ్లల్లో చేరుతుందన్నారు. కోఆప్షన్‌సభ్యురాలు ముంతాజ్‌బేగం మాట్లాడుతూ ప్రజలకు కలుషిత నీరు సరఫరా కాకుండా, తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. టీడీపీ కౌన్సిలర్ కృపాకర్ సభ దృష్టికి తెచ్చారు. మున్సిపల్ ఇంజనీర్ల నిర్లక్ష్య వైఖరిపై టీడీపీ కౌన్సిలర్ పవన్‌గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. కౌన్సిలర్ రవి మాట్లాడుతూ సాయిబాబా గుడి వద్ద రోడ్డును ఆక్రమణ, ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పనులతో కూడిన అజెండాకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

సంక్షిప్త సమాచారం

30లోగా ఈ-కేవైసీ చేయించుకోండి

గుంతకల్లు: రేషన్ కార్డుదారులు ఈ నెల 30లోగా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఆర్‌డీఓ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. లబ్ధిదారులు వారి పరిధిలోని రేషన్ డీలర్లు, వీఆర్వో, సీఎస్‌డీటీల వద్దనున్న ఈ-పాస్ యంత్రాలు, వీఎస్‌డబ్ల్యూఎస్ మొబైల్ యాప్ ద్వారా ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

హెడ్‌కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

గార్లదిన్నె: కేజీబీవీలో మహిళా హెడ్‌కుక్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ చంద్రనాయక్ బుధవారం తెలిపారు. జనరల్ మహిళ 42, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళ 47, దివ్యాంగులకు 52 ఏళ్లు వయో పరిమితి ఉందన్నారు. దరఖాస్తులను ఈనెల 30వ తేదిలోపల ఎమ్మార్సీలో అందజేయాలని సూచించారు.

వ్యక్తి అదృశ్యం

గార్లదిన్నె: బ్రహ్మసముద్రం మండలం కోనాపురానికి చెందిన దండు కరేగౌడ అనే వ్యక్తి అదృ శ్యమయ్యాడు. ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా వివరాలు..దండు కరేగౌడ గార్లదిన్నెలో తమ చెల్లెలు ఇంటికి ఈనెల 19న వచ్చి 20న ఇంటి నుంచి బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించలేదు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విజయవాడ ప్యాసింజర్‌ను పునరుద్ధరించాలి

గుంతకల్లు: కరోనా సమయంలో రద్దయిన యశ్వంత్‌పూర్-విజయవాడ ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టీసీ నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం డీఆర్‌ఎం చంద్రశేఖర్‌గుప్తాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడకు, బెంగుళూరు వెళ్లడానికి అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉన్న విజయవాడ ప్యాసింజర్‌ను పునఃప్రారంభించాలన్నారు.

నేటి నుంచి రెమిడియల్ క్లాసులు

గుత్తి: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో గురువారం నుంచి ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ క్లాసులు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ మీనాక్షి చెప్పారు. ఈ మేరకు బుధవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మే 9వ తేదీ వరకు క్లాసులు జరుగుతాయని, ఫెయిల్ అయిన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నాటుసారా తయారీని ప్రోత్సహించొద్దు

తాడిపత్రి: నాటుసారా తయారీని గ్రామాల్లో ఎవరూ ప్రోత్సహించవద్దని ఎక్సైజ్ సీఐ నాయుడు ప్రజలకు సూచించారు. గదరగుట్టపల్లి, వెంకటాంపల్లి, అలూరు, సజ్జలదిన్నె గ్రామాల్లో బుధవారం ఆయన నవోదయం 2.0 పేరిట తన సిబ్బందితో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

పెద్దవడుగూరు : రావులుడికి గ్రామంలో ఓ యువకుడు టర్పెంట్ ఆయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వివరాలు.. గ్రామానికి చెందిన తిరుపాల్ కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం రాత్రి టర్పెంట్ ఆయిల్ తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అనంతరం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

తాగునీటి సమస్య తీర్చాలి

యాడికి: మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే తీర్చాలని సీపీఐ నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకటరాముడు యాదవ్, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫి ఎంపీడీఓ వీర్రాజుకు వినతి పత్రం అందజేశారు.

కూటమి ప్రభుత్వానికి ముస్లింలే బుద్ధి చెబుతారు

పామిడి: వక్ఫ్ సవరణ చట్టం తెచ్చిన కూటమి ప్రభుత్వానికి ముస్లింలే బుద్ధి చెబుతారని సీపీఐ గుంతకల్ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి హెచ్చరించారు. బుధవారం స్థానిక షాదీఖానాలో వక్ఫ్‌బోర్డు సవరణ చట్టంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల నడుమ బీజేపీ చిచ్చు రేపుతోందన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని సరి చేయాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబునాయుడు, డీసీఎం పవన్ కళ్యాణ్‌పై ఉందన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు కే రహీమ్, పీసీ రత్నరాజు, తూర్పింటి ఓబులేసు, ఓంకార్, సారాభి, శివన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

పామిడి: పామిడి పంచాయతీలో నిరుపేదలకు ఇళ్లస్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని భారతీయ భీమ్ సేన వ్యవస్థాపకులు రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు సాకే ఓబులేసు, రమేష్ కోరారు. బుధవారం తహసీల్దార్ ఎస్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అందజేశారు.

లక్ష్యంతో ముందడుగు వేయండి



మాట్లాడుతున్న ఎస్కేయూ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్‌బాబు

గుంతకల్లుటౌన్: విద్యార్థులు ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందడుగు వేస్తే తప్పనిసారిగా విజయం సాధిస్తారని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఈ.రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల 57వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వివిధ కోర్సుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.3 వేలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సాలాబాయి, చిప్పగిరి ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ వరదరాజులు, అధ్యాపకులు పాల్గొన్నారు.